Reg. No. M. 1714.

అష్టమసంపుటము. ద్వితీయసంచిక.

# గ్రంథాలయసర్వస్వము.

ఆంధ్రదేశ గ్రంథాలయసంఘపక్షమున
ప్రకటింపఁబడు మాసపత్త్రిక.

సంపాదకుఁడు:
అయ్యంకి వేంకటరమణయ్య.

## విషయసూచిక

ధర్మగ్రంథాలయము-వృత్తియందు త్రోవజూపుట. ౧౭
సంచారగ్రంథాలయ పేటికలు. ... [illegible]
అమెరికాదేశ గ్రంథాలయసభ ... ౨౪
'డెన్వోర్' పట్టణగ్రంథాలయము. ... ౨౮
శ్రీరామగ్రంథాలయసభ, సాలూరు. ... ౨౯
గ్రంథముల చదువరుల అభివృద్ధి ... ౩౧
డెలావేర్ జిల్లా (అమెరికా). ... ,,
తాడేపల్లిగూడెం తాలూకా బోర్డు ... ,,
'టొరెంటో' పట్టణగ్రంథాలయము. ... ౩౨
బ్రిస్టలిక గ్రంథాలయము. ... ,,

---

బెజవాడ: ఆంధ్ర గ్రంథాలయ ముద్రాక్షరశాలయందు
క. కోదండరామయ్యగారిచే ముద్రింపఁబడి ప్రకటింపఁబడినది.
వార్షికమూల్యము రు. ౧-౮-౦.] [విడిసంచిక వెల రు ౦-౨-౦.

# విజ్ఞాన చంద్రికా మండలి, బెజవాడ.

## అచ్చునకు సిద్ధముగానున్న గ్రంథములు

### మానవధర్మదర్శిని.

ఇటలీదేశ భక్తాగ్రేసరుడగు "మాజినీ" మహాశయుని గ్రంథము ననుసరించి, శ్రీ శ్రీ శ్రీ యోగి తత్త్వానందస్వామి, బి. ఏ., గారిచే రచియింప బడినది. "మాజినీ" మహర్షిపుంగవుని యొక్క విపులమగు జీవితచరిత్రముగూడ చేర్చబడినది.

### ౨. డచ్చిప్రజాస్వామిక ప్రారంభము.

దేశభక్త కొండ వెంకటప్పయ్యగారిచే రచింపబడినది.

### ౩. ఫ్రెంచి స్వాతంత్ర్యవిజయము. ద్వితీయభాగము.

అయ్యదేవర కాళేశ్వరరావుగారిచే రచియింపబడినది.

### ౪. బీజగణితము.

కొమర్రాజు లక్ష్మణరావుగారిచే రచియింపబడినది.

---

### అపక్వశాకాహారాద్వైత సిద్ధాంతము

ఇదియొక నూతనగ్రంథము. ఇందలి విషయములు బహువిచిత్రముగాను అతిసులభముగాను యుండును. దీనినిబట్టి మనుజులు నడుచుకొనినచో దరిద్రము, వ్యాధి యుండదు. ప్రతిమనుజునకు తృప్తి, చిదానందము, బలము, తేజస్సు, పరాక్రమము గలిగి ఎవరంతటవారు యితరుల సహాయములేనిదే జీవింపగల సామర్థ్య మేర్పడును. ఈశ్వర సాక్షాత్కారము, వైరాగ్య మెట్లు గలుగునో వాటికి నయితము ప్రత్యక్షసాధనలు చెప్పబడియున్నవి. ఈపుస్తకము వలయువారు గ్రంథకర్తకు 2-0-0 మనియార్డరుద్వారా పంపి తెప్పించుకొనవలెను.

గ్రంథకర్త,
బొల్లాప్రగడ సుందర గోపాలరావు,
...కృతి చికిత్సాశాస్త్రవేత్త, రాజమహేంద్రవర

1 RSVM01A148



# గ్రంథాలయసర్వస్వము.

| సంపు ౮. | బెజవాడ - ఆగష్టు ౧౯౨౯. | సంచిక ౨. |
|---|---|---|



## ధర్మగ్రంథాలయము - వృత్తియందు త్రోవజూపుట.

దేశమునందలి యువకులయొక్క నడవడికయందు గ్రంథ భాండాగారి మంచి పలుకుబడిని గలిగియున్నాడు. వృత్తులనుగురించియు, వృత్తులయందు ప్రవేశించినపిమ్మట ఆజీవితముయొక్క అక్కరలను గురించియు అమూల్యమైన విషయములను గ్రంథాలయము దెలుపగలదు. వృత్తులయందు గ్రంథాలయములు యెట్లు సహాయము చేయగలవు అని అనేకమందికి సందేహము గలదు. అందుచేత ప్రజాసామాన్యమునకు వృత్తులను ఏర్పరచుకొనుటయందు గ్రంథాలయములు యెట్లుతోడ్పడగలవో వివరింతుము.

వృత్తియందు సహకారమనగా, సామాన్యుడగు మనుజునకు ఆతడు తన జీవనోపాధిని నిర్ణయించుకొనుటయందు తోడ్పడుటయే! లాభకరమగు పనులయందు నియోగమైయున్నవారందరును తమ వృత్తులయందు ప్రవేశించినవారే యై యున్నారు. అందుచేత ఒకమానవుడు ఆతడు చేయుటకు యోగ్యమైయున్నపనిని ఆతడు కనిపెట్టులాగున తోడ్పడుటయు, ఆపనికి కావలసిన మంచితరిబీతును సంపాదించుటయు, ఆతడు తరిబీతును పొందినదానికి ఒకపనిని సంపాదించుటయు, ఆతడు యేరుకొనిన వృత్తియందు అభివృద్ధిని బొందుటయు ఇదియంతయు వృత్తియందు త్రోవజూపుటయే యగుచున్నది. క్రమప్రకారమును శాస్త్రోక్తమును అగు త్రోవను ఏర్పరచి జూపుటకు జేయు ప్రయత్నము విద్యావిషయమునందొక క్రొత్త పోకడయై యున్నది. అమెరికాదేశ విద్యాప్రవీణుడొకడు సహజవివేకముతో ఈత్రోవను

జాపు పద్ధతిని మొట్టమొదట పాఠశాలలయందు దేర్పాటుచేసెను. ఆ విద్యాప్రవీణుడు యీతోవను జాపుపద్ధతిని ఆరు ప్రముఖ్యమగు మెట్లక్రింద విభజించినాడు.

మొదటిమెట్టు — ఎవరికి వారు తెలిసికొనుట. ఇది వింతగ కాన్పించ వచ్చును, కాని ప్రతివానికిని స్వసామర్థ్యము మీద నమ్మక ముండుట అత్యంతావసరము. అది యుండినగాని ఒక కార్యమును చేయగలనని నిష్కర్షగ ఇతరులకుగాని తన యజమానికిగాని చెప్ప జాలడు. తన ప్రయోజనములను, సామర్థ్యములను, జ్ఞానములను, నిపుణతలను, అభిరుచులను, అన్నింటిని ప్రేరేపించునట్టి అనుభవముల నాతడు కలిగి యుండవలెను. ఇంతవరకు ఆతనికి అనుభవములవలన దెలిసిన గాని, ఆతను తన జీవితముయొక్క పాటునకు సరిపుచ్చుకొనుట యందు ప్రయాస పడును. ఈ విషయమున అమెరికాదేశమందలి పాఠశాలలు అమూల్యమైన పనిని జేయుచున్నవి. తన ప్రయోజనములను సామర్థ్యములను అభిరుచులను విద్యార్థి కనుగొని, తన్మూలమున తన్ను దాను దెలిసికొని, వృత్తిని జేయు నప్పటి జీవితమునకు సరిపుచ్చుకొనుటకు అత్యంత ఆవశ్యకమగు తన సామర్థ్యమునందు నమ్మకమును నిర్మించుకొనుటకు ఆదేశ పాఠశాలలు తోడ్పడుచున్నవి.

రెండవమెట్టు — వృత్తులను జేయు సావకాశము లేమిగలవో దెలిసికొనుట. ఒకవ్యక్తి తనకున్న ప్రయోజనములను, సామర్థ్యములను, నైపుణ్యములను, మొదలైన వానిని మాత్రము దెలిసికొని యుండిన యెడల జీవనోపాధికి సంబంధించినంతవరకు అతనికి వాని ప్రయోజన మేమి గలదు! అందుచేత, తన సామర్థ్యములను అమ్మతగిన వృత్తులను జేయు సావకాశము లేమిగలవో ఆతనికి దెలియవలెను.

నూటికి 90 మందికంటె ఎక్కువమంది జనులు తమ జీవనోపాధికై పనిజేయవలసిన వారైయున్నారు. అందుచేత దాదాపుగా అందరికిని గూడ వృత్తులను గూర్చిన యథార్థమైన వృత్తాంతము దెలియుటకు తగిన సదుపాయము లుండవలెను. అందువలన యుక్తమైన వృత్తులను యేరుకొనుటయందు వారికి సదుపాయముండును. పాఠశాలలయందు వృత్తుల విషయమై, ప్రత్యేకము క్లాసులు పెట్టి పాఠశాలల

యందు బోధించుటమూలమున అమెరికా దేశమందీపనిని నిర్వర్తించుచున్నారు.

ఎవరికైనను ఒక వృత్తిలో దిగకపూర్వము దానినిగూర్చి తెలిసికొనవలసిన ప్రధానమైన విషయములు కలవు. మొదటిది, ఆవృత్తిని జేయుటకు యెట్టి నిపుణత కావలెను? రెండవది, ఆనిపుణతలను విచక్షణతతో నిర్వహించుటకు ఆవశ్యకమైన సాంకేతికజ్ఞాన మెద్ది? మూడవది, ఆవృత్తియందు జయమును పొందుటకుగాను పనివానికి ఉండవలసిన అసామాన్యమైన విషయము లేమి? నాలుగవది, ఈపనియందు జయమునొందుటకు గాను, ఈపనియందు గల అసామాన్య విషయములేమి? పట్టణమునందు నివసించు పిల్లవాడు పారిశ్రామిక వృత్తులను గూర్చి మాత్రమే తెలిసికొనుట న్యాయము గాదు. పల్లెటూరు పిల్లవాడు వ్యవసాయమును గూర్చి మాత్రమే తెలిసికొనుటయును న్యాయము గాదు. అందుచేత అనేక అవకాశములందు గల వృత్తులను గూర్చి విద్యార్థులు తెలిసికొనుటకు సదుపాయము లుండవలెను.

పరిశ్రమ, వ్యవసాయము, గృహనిర్మాణము, వర్తకము మొదలైన విషయములలో ఒకటి రెండు వృత్తులను విద్యార్థిని విభజింపనిచ్చి, దానికి తోడుగా వ్యాపారసముదాయమును జతపర్చినయెడల ఆతడు వృత్తియందు ప్రవేశించిన పిమ్మట జీవితమును సరిపుచ్చుకొనగలడు.

మూడవమెట్టు — విశేషానుభవము గలిగిన ఒకనితో సలహా జేయుట. వీనికే పాఠశాలలందు "సలహాదారు" అని పేరు. అతడు చాల అనుభవముగలవాడుగను, ఉపదేశ విద్యయందు తరిబీతు పొందినవాడుగను, తమ వృత్తిని ఎన్నుకొనుటకు సంబంధించిన సమస్యలను గూర్చి సంపాదించుటకు విద్యార్థులకు తగినంత నమ్మకము గలవాడుగను ఉండవలెను. విద్యార్థి తన సామర్థ్యములను గూర్చియు, నైపుణ్యతను గూర్చియు, జ్ఞానమును గూర్చియు సరియైన గ్రహింపును గలిగియున్నాడో లేదో యను విషయమును, వృత్తిని తాత్కాలికముగా ఎన్నుకొనుటకు గాను వృత్తియందు పనిజేయదగిన సావకాశము

లను మఱించి తగినంత జ్ఞానము విద్యార్థికి ఉన్నదో లేదో యను విషయమును, తెలిసికొని యుండవలసిన బాధ్యత "సలహాదారు" నిదై యున్నది. ఏడవతరగతి మొదలు పన్నెండవ తరగతివరకు గల 500 మంది పిల్లలకు ఒక సలహాదారుని యొక్క యావత్తు కాలమును అవసరమై యుండును. బాలురకు పురుషుడును, బాలికలకు స్త్రీయును ప్రత్యేకముగ సలహాదారులుగనుండుట మంచిది.

నాల్గవమెట్టు — వృత్తి విద్య. తాత్కాలికముగవృత్తిని విద్యార్థి ఎన్నుకొనిన పిమ్మట అతనిని ఎదుర్కొను సమస్యలివి. నాకు అభిరుచి గల వృత్తికి మంచి తరిబీతు ఎక్కడ లభించును? దానికి ఎంత తరిబీతు కావలెను? దానికి ద్రవ్య మెంత కావలెను? నేను వినియోగించదగిన కాలమునకు, ద్రవ్యమునకు, శక్తికి తగిన మంచితరిబీతు ఎక్కడ లభించును? తరిబీతుకు గల సావకాశములను గురించి తెలిసికొనుటకు "సలహాదారు" మిక్కిలి యుపయోగకారి. ఈ తరిబీతు మూడుభాగములుగా నుండును. మొదటిది నిపుణతయందు తరిబీతు, రెండవది వృత్తివిద్యకు సంబంధించినట్టియు సాంకేతిక మైనట్టియు జ్ఞానమునందు తరిబీతు, మూడవది సహవాసేచ్ఛయందు జ్ఞానము. మొదటి రెండింటి యందును శ్రద్ధవహించి, దీనిని నిర్లక్ష్యతతో జూడకూడదు. 4,300 మంది తమ వృత్తులను పోగొనబడినట్టుగా లెక్క తయారు జేయబడెను. అందులో నూటికి 34 మంది మాత్రము తగిన నైపుణ్యత లేకపోవుటచే తమ వృత్తులను పోగొట్టుకొనిరి. నూటికి 63 మంది తమతోడి పనివారలతో కలిసి మెలిసి యుండజాలక తమ యుద్యోగములను బోగొట్టుకొనిరి. వీరు ఇతరులతో అనగా తమ తోడి పనివారలతో పోట్లాటలను పెట్టుకొని, వారితో నెగ్గలేకపోయిరి ఎక్కువ ఉద్యోగములు పోవుటకు ప్రధానకారణము ఇంత స్వల్ప విషయమైతే దీనిని పాఠశాలను విడువక పూర్వమే సర్దివేయుట సులభము

అయిదవమెట్టు — ఉద్యోగమును సంపాదించుట. ఒకవృత్తికై తరిబీతుపొందినవిద్యార్థి. అతనితరిబీతు జయప్రదముగ సంపూర్తియైన పిమ్మట అతనికి తగిన ఉద్యోగము లభింపవలెను. విద్యార్థులను తయారుజేయుటయందు ప్రజలయొక్క ద్రవ్యము అమితముగా,

ప్రభుత్వమువారివలన ఖర్చు జేయబడుచున్నది. విద్యార్థులు తమస్వంత ద్రవ్యమునుకూడ వ్యయపరచుచున్నారు. ఇట్టిస్థితియందు విద్యార్థుల తరబీతు పూర్తియైనపిమ్మట వారికి తగిన యుద్యోగము లభింపజేయని యెడల ఈద్రవ్యమును ఇట్లు వృథగా వ్యయపరచుట ఎందులకు?

ఆరవమెట్టు — విద్యార్థిదశ పూర్తియైనపిమ్మట ఒకవ్యక్తి తన వృత్తియందు అభివృద్ధినిపొందుట, విద్యార్థులు పాఠశాలను విడిచిపెట్టుటతో పాఠశాలలు వానిని విడిచిపెట్టక ఆతను పిమ్మట తనవృత్తియందు అభివృద్ధి జెందుటనుగూడ కనిపెట్టుచుండవలెను. ఇందువలన తాము విద్యార్థుల కిచ్చుచున్న విద్యావిధానమును వృత్తుల నవలంబించుచున్న వారియొక్క అనుభవములనుబట్టి అభివృద్ధి జేయవచ్చును.

ఈ ఆరుమెట్లయందునుగూడ గ్రంథభాండాగారి అమూల్యమైన సహాయము చేయగలదు. క్రొత్తగ్రంథములను పరిచయము జేయుటవలన వ్యక్తియొక్క అవసరములనుబట్టి వృత్తులను గూర్చిన విషయములకు సంబంధించిన వ్యాసములుగల మాసపత్రికలను వారపత్రికలను దినపత్రికలను పరిచయము చేయుటవలనను అమితసహాయము చేయవచ్చును.

వివిధ విశ్వవిద్యాలయముల యొక్కయు, కాలేజీల యొక్కయు. ఇతరవృత్తి విద్యా పాఠశాలల యొక్కయు ఈ సంవత్సరపు క్యాటలాగులను సంపాదించి గ్రంథాలయమునం దుంచి, కావలసిన వారికి అందలి విషయములను విప్పి జెప్పుచుండవలయును.

ప్రథమమునందు వృత్తిలో ప్రవేశించు వారికి, ఉద్యోగము ఎట్లు దొరకునను విషయము అనేకమందికి గొప్పసమస్య. ఈ విషయమునుమీద వ్రాయబడు వ్యాసములను ప్రతివత్సరమును చదువరుల దృష్టి నాకర్షింపబడు లాగున చేయవలయును. ఒకవృత్తియం దున్నవాడు అందు ద్రవ్యము అభివృద్ధి కావలయునని తలంచుట యనగా ఆతడు తనవృత్తిని లేక ఉద్యోగమునందు ఇంకను ఎక్కువ ప్రావీణ్యతను జూపవలయు నన్నమాట. ఈ ప్రావీణ్యతను సంపాదించుటయందు సహాయము జేయుట గ్రంథాలయముయొక్క ధర్మమైయున్నది. ఇట్టి ప్రావీణ్యతను సంపాదించుటయందు ఉపన్యాస తర

గతులు, ఉత్తరమూలమున తరగతులు, తీరుబడి సమయములందు క్లాసులు,— ఇట్టివి ఎన్నియో యుండును. వీటి నన్నింటిని గురించియు, వివరములను సంపాదించి గ్రంథాలయమునం దుంచవలయును.

ఆరుమెట్లే పైనిజెప్పిన ఒకవ్యక్తి వృత్తి నవలంబించుటకు తగిన సాధనములు. ముందుగా బజారునందు బెట్టుటకు తనదగ్గిర ఏమిసిద్ధముగా నున్నదో ప్రతివ్యక్తియున్ను లెక్కించు కొనవలెను. తనదగ్గర నున్న పదార్థమును అమ్ముటకు పూర్వము, బజారునందున్న పరిస్థితులను గూర్చి తెలిసికొన వలెను. తన పదార్థమును బజారునందు అమ్మకమునకు బెట్టుటను గురించి ఒక ప్రవీణునితో సంప్రదింప వలెను. ఒక వృత్తియందు ప్రవేశింప నిర్ణయించుకొన్న పిమ్మట తాను వినియోగింప గలిగినంత కాలమును శక్తిని ఆపనికి తరిబీతు పొందుటయందు వినియోగింప వలెను. అగత్యమైన తరబీతును పొందినపిమ్మట తాను తరిబీతు పొందిన పనియందు ప్రవేశింపవలెను. అట్లు ప్రవేశించి ఆపనియందు తగినంత అభివృద్ధిని పొందుటకై ఒళ్లువంచి పనిచేయవలయును.

---

## సంచార గ్రంథాలయ పేటికలు.

సంచార గ్రంథాలయ పేటికల మూలమున స్థానిక సంస్థలును (బోర్డులు మ్యునిసిపాల్టీలును) సహకారసంస్థలును ఎక్కువ సౌకర్యముగాను మిక్కిలి చౌకగాను విద్యార్థిదశ దాటిన వారికి జ్ఞానాభివృద్ధి చేయవచ్చును.

సంచార గ్రంథాలయ పేటికయనగా సుమారు 15 అంగుళములు ఎత్తును 6 అంగుళములు లోతును 18 అంగుళముల పొడుగును గల పెట్టె. దీనిని దేవదారు చెక్కతోగాని టేకుచెక్కతోగాని చేయవచ్చును. ఈపెట్టెకు రెండుప్రక్కలను గొళ్లెములు వేయబడి యుండును. వానిలోగుండా తాడు నొకదానిని కట్టినచో ఆమూలమున ఈపెట్టెను ఒకకఱ్ఱకు తగిలించి చులకనగా దీసికొని పోవచ్చును. ఈపెట్టెకు అడ్డముగా రెక్కతలుపులు అమర్చబడి యుండును. పైభాగమందు 2 లేక 3 అంగుళముల వెడల్పు సొరుగొకటి అమర్చబడియుండును. ఈ సొరు

గులో పుస్తకముల జాబితాలు రిజష్టర్లు యుంచుదురు. క్రింది భాగ మంతలో పుస్తకములుండును.

ప్రతితాలూకాకును అధమము స్కూళ్ల డిప్యూటిఇన్స్పెక్టరు అధికారియున్నాడు. ఈయన తనతాలూకాయందున్న స్కూలుమాష్టర్లందరకు "సెంట్రిలుక్లాసు"లను నడుపుచుండును. బెజవాడ తాలూకాను మాదిరిగా తీసుకొనవచ్చును. ఈతాలూకాలో అయిదుచోట్ల సెంట్రిలుక్లాసులు నడుచుచున్నవి. బెజవాడ సెంట్రిలుక్లాసుకు బెజవాడ యందలి స్కూలుమేష్టర్లును కంకిపాడు ఫిర్కానుంచి కొందరును వత్తురు. ఇట్లే కంకిపాడు, కొండపల్లి, మైలవరం, తోట్లవల్లూరు క్లాసులకు ఆ యా ప్రాంతములందున్న స్కూలుమాష్టర్లు వత్తురు.

మన తాలూకాబోర్డులు ప్రతిసంవత్సరము పుస్తకములమీద కొంతసొమ్మును వ్యయపెట్టుచున్నవి. ఇందులో నుండిగాని స్పెషలు గ్రాంటులో నుంచిగాని ప్రథమము రు 500 లుతో పని ప్రారంభించ వచ్చును. ఏబది రూపాయీలు వ్యయపెట్టినచో ఒక సంచార గ్రంథాలయ పేటికను అందులో నుండవలసిన పుస్తకములను కొన వచ్చును. ఈవిధముగా రు 500 లుతో 10 పెట్టెలు సంపాదించ వచ్చును. ఈ పెట్టెలను తాలూకాబోర్డులో ఒక గుమాస్తా యధీన మందుంచి అవసరమును (డిమాండు) బట్టి సెంట్రిలు క్లాసులకు చేర్చ వచ్చును. అక్కడికి వచ్చు స్కూలుమాష్టర్లలో కొందరి పరమున ఒక్కొక్కరికి ఒక్కొకపెట్టెను ఈయవచ్చును. ఆయన తనగ్రామము నకు దానినిచేర్చి తన యధీనమం దుంచుకొనవచ్చును. ప్రతి పెట్టె సొరుగులోను అందున్న పుస్తకముల జాబితాలు అచ్చొత్తించినవి పెట్టబడి యుండును. వానిని ఈస్కూలుమాష్టర్లు చుట్టుపట్ల నున్న వారికి పంచిపెట్టవలెను. పుస్తకములు కావలసినవారికి ఒకరిజష్టరులో సంతకము చేయించుకొని ఎరువీయవలెను. పుస్తకము పూర్తియైన పిదప దానిని తిరిగి ఇచ్చి మరియొకపుస్తకమును చదువరి తీసికొనును. ఈవిధమున ఆప్రాంతపు వారిలో చదువువచ్చి చదువ నిచ్ఛ గలవారందరు చదివినపిదప తిరిగి సెంట్రిలు క్లాసుకు వెళ్ళునపుడు ఈ పెట్టెను అక్కడకు చేర్చి మరియొకపెట్టెను తెచ్చుకొనవచ్చును.

ప్రథమములో పదిపెట్టెలతో పని ప్రారంభించినను రెండవ సంవత్సరమునకు ఇరువది పెట్టెలగును. రానురాను సంఖ్య హెచ్చును. తాలూకాకు కావలసిన పెట్టె లేర్పడువరకు పెట్టెల నమర్చుచుండ వచ్చును.

దీనికి కావలసిన డబ్బు సంపాదించుట మిక్కిలి సులభము. వేరే సిబ్బంది అవసరములేదు. తాలూకాబోర్డు గుమాస్తాకును స్కూలు మాష్టర్లకును వేర జీతమియ్య నవసరములేదు. మన తెలుగుపుస్తకముల బైండు బాగా యుండదు గనుక ప్రతిసంవత్సరమును వానిని బైండు చేయించుచుండవలెను. రిజష్టర్లకును, పుస్తకముల జాబితాలకును కొద్ది డబ్బు ఖర్చగును. కావున మన తాలూకాబోర్డులును మ్యునిసిపాల్టీలు ఈవిధానము నవలంబించి తమతమ ప్రాంతములందు విద్యాభివృద్ధిచేయ వచ్చును. ఇట్లే కోఆపరేటివ్ యూనియనులుకూడా చేయవచ్చును.

ఆంధ్రభాషయందు అన్ని విద్యాశాఖలకు సంబంధించిన గ్రంథములు ప్రకటించుటకు ప్రారంభించినవారు విజ్ఞానచంద్రికా గ్రంథమండలివారు. ప్రప్రథమున మిక్కిలి జయప్రదముగా జరిగినపని అనేక కారణములచే కొంత సన్నగిలినది. అందు ముఖ్యకారణము తగిన ప్రోత్సాహము లేకుండుట. ప్రోత్సాహమనగా వారి ప్రచురములు విరివిగా కొనుటయే. ఇట్లే ఎన్నియో గ్రంథమాలలు మన ఆంధ్రదేశమున ఇప్పుడు ప్రకటింపబడుచున్నవి. సమర్థతగల గ్రంథకర్తలెందరో యున్నారు. వారి సేవను స్వీకరించువారు మిక్కిలి యరుదుగా నున్నారు. ఇచ్చట వివరింపబడిన మార్గము ననుసరించి సంచార గ్రంథాలయ పేటికల మూలమున కృషిచేసినచో అచిరకాలమున ఆంధ్రదేశమం దంతటను విద్యాభివృద్ధి జరుగుట యటుండ భాషాభివృద్ధి అమితముగా జరుగును. అధమము 100 సంస్థలైనను ఈవిధానము నవలంబించినచో సంవత్సరమునకు రు 40,000వరకు ఆంధ్రగ్రంథములకొరకు వెచ్చించబడును. ఇదియనగా గ్రంథకర్తలకును గ్రంథప్రకాశకులకును ఎంతో ప్రోత్సాహము. ఆంధ్రభాషావధూటికి అచిరకాలమున నెన్నియో వివిధాలంకారములు చేకూరును. భాషాభివృద్ధియు దేశాభివృద్ధియు సిద్ధించును.

కావున ఆంధ్రనాయకులారా! తమతమ యాజమాన్యము క్రిందనున్న సంస్థలలో ఈ విధానము నవలంబించి దేశాభివృద్ధికిని భాషాభివృద్ధికిని తగుసహాయము చేయవలయునని సవినయముగా ప్రార్థించుచున్నాను.

ఇట్లు విన్నవించు,
సూరి వేంకటనరసింహశాస్త్రి.

---

# అమెరికాదేశ గ్రంథాలయ సభ

(గతసంచిక తరువాయి)

## రెండవ సమావేశము.

మేనెల 14 వ తేదీ ఉదయము ఈ సభ రెండవసారి సమావేశమాయెను. ఆనాడు "ప్రత్యేకవిషయ గ్రంథాలయము" లను గూర్చి చర్చింప బడినది. గ్రంథాలయసంఘముయొక్క కోశాధికారియొక్కయు, ఆర్థికసంఘముయొక్కయు నివేదికలు చదివినట్టుగా ఎంచబడి అంగీకరింప బడెను. నిబంధనకు సవరణలు చర్చింపబడి అంగీకరింపబడెను.

ప్రత్యేక గ్రంథాలయములు గ్రంథభాండాగారియొక్క దయాదాక్షిణ్యములను బట్టి నడపుటకు వీలులేదు. అందలి గ్రంథములు అచటి జనులు కోరు విషయములకు సంబంధించినవియై యుండవలయును. సముద్రతీర ప్రాంతమైనయెడల ఓడలను నడపువిద్య, పడవలను నిర్మించు విధానములకు సంబంధించిన గ్రంథములు ఎక్కువగా ఆగ్రంథాలయమం దుండవలెను. గనులుండు ప్రదేశమైన యెడల గనులు త్రవ్వు శాస్త్రగ్రంథములు, లోహములతో చేయు పరిశ్రమలకు సంబంధించిన గ్రంథములు అందు విశేషముగా నుండవలయును. వ్యవసాయముచేయు ప్రదేశ మైనయెడల అందుకు సంబంధించిన గ్రంథములు ఎక్కువగా నుండవలయును.

"దేశమునందు జరిగిన ఆర్థిక మార్పులు"అను గ్రంథము మరునటి దినమున ప్రచురము కానుండగా, ఆ గ్రంథవిషయము ముచ్చటింప బడెను.

గ్రుడ్డివారలకు గ్రంథాలయములు ఎక్కువగా తోడ్పడు విషయమును గూర్చి ముచ్చటింపబడెను. గ్రుడ్డివారలకు ఆ దేశమందు ప్రత్యేకముగా 15 గ్రంథాలయములు గలవు. అందలి గ్రంథములను చదువు చదువరులలో నూటికి 95 మంది, పోష్టుద్వారానో లేక టెలిఫోను ద్వారా కబురంపియో, గ్రంథములను తెప్పించుకొందురు. పాఠశాలలందలి గ్రుడ్డిపిల్లల కొరకై ప్రభుత్వమువారు 2,25,000 రూపాయలను వ్యయపరచిరి.

గ్రంథాలయోద్యమమునకై విశేషశ్రమను జేసిన హెన్రీజేమ్సు కార్ అను నాయనయు ఆయన భార్యయు, కార్ గారికి జబ్బుచేయుటచే, ఈసభకు రాలేక పోయిరి. ఏబదిసంవత్సరములనుండి ఈ సంఘమందు సభ్యుడుగా నున్న కార్ గారు 8 సభలకు తప్ప మిగిలిన అన్ని సభలకును వచ్చి యుండిరి. ఈ రానిసభలలో మూడు ఆయన సభ్యుడు గాకమునుపు జరిగినవి. ఆయనకు ఆరోగ్యము గలుగ గోరుచున్నామనియు, మరుసటి సంవత్సరము సంపూర్ణారోగ్యముతో చూడగోరుచున్నామనియు, సందేశమంపబడినది.

## మూడవ సమావేశము

16 వ తేదీ ఉదయమున మూడవసమావేశము జరిగెను. న్యూయార్కు నగరమందున్న ప్రెసిడెంటు రూస్ వెల్టు గ్రంథాలయమును గూర్చి ఉపన్యాస మియ్యబడెను. ఈసభ జరుగుచున్న వాషింగుటను పట్టణచరిత్రకు సంబంధముగల జార్జివాషింగుటను యొక్కయు, అబ్రహాము లింకోలను యొక్కయు, చరిత్రలు సంస్మరింపబడెను.

అమెరికా దేశగ్రంథాలయసంఘమునకు బాలశాఖయొకటిగలదు. ఆవత్సరము తయారైన గ్రంథములలో పసిపిల్లలకు ఎక్కువ యోగ్యముగానుండు గ్రంథమునకు యీశాఖవారొకపతకమును ప్రతిసంవత్సరమును ఇచ్చెదరు. ఈవత్సరము ఈపతకము "ట్రంప్టెటర్ ఆఫ్ క్రాకో" అనుగ్రంథమున కీయబడినది.

## నాల్గవ సమావేశము.

నాల్గవ సమావేశము 18 వ తేదీ ఉదయమున జరిగినది. ఇదియే ఆఖరి సమావేశము. అమెరికాదేశ అధ్యక్షులగు "హూవరు"

గారి సందేశముతో ఈసభ ప్రారంభమాయెను. నాడు "హెూవరు" గారు 2,800 మంది ప్రతినిధులతో గలిసి ఫొటోగ్రాఫునందు కూర్చునియుండిరి. ఆసభయందే హెూవరుగారిని అమెరికాదేశ గ్రంథాలయసంఘమందు గౌరవసభ్యులుగా జేసిరి. మరియు "లీగ్ ఆఫ్ నేషన్సు" యొక్క గ్రంథభాండాగారికయగు "సీవెన్సుమా" గారు ఉత్తర ప్రత్యుత్తర సభ్యులుగా జేర్చుకొనబడిరి. మరికొన్ని యుపన్యాసములైన పిమ్మట ముందు సంవత్సరమునకు కార్యనిర్వాహకులు ఎన్నుకొనబడిరి. పిమ్మట ఈ క్రింది తీర్మానములు అంగీకరింపబడినవి.

## తీర్మానములు.

ఏబదియొకటవసభ జయప్రదముగా జరుగుటకు కావలసిన ఏర్పాటులను చక్కగా చేసినందులకు ఆహ్వానసంఘమువారికి ఈ సంఘమువారు వాదనము లర్పించుచున్నారు.

అమెరికాదేశ గ్రంథాలయోద్యమమునకు అవిచ్ఛిన్నముగా విరాళముల నిచ్చి తోడుపడుచున్నందులకు కార్నిజీ కార్పొరేషను (న్యూయార్కు) వారి కీసభవారు కృతజ్ఞతను వెల్లడించుచున్నారు.

విదేశములనుండి ఈసభకు విచ్చేసిన గ్రంథభాండాగారికులకు ఈసభవారు తమ సంతసమును వెలిబుచ్చుచున్నారు.

## మిగతసభలు

"ఆరురోజులు జరిగిన సభలో సమావేశములు నాలుగు మాత్రమే అగుపడుతవి. తీర్మానములుకూడా స్వల్పమే. మిగిలినకాలమంతా ఏమి చేసిరి" అని చదువరులకు సందియము తోచి యుండవచ్చును. వారికి వట్టి తీర్మానములు చేయు నలవాటు లేదు. పనియంతయు ఉపసంఘ సమావేశముల వలన జరుగును. అట్టి ఉపసంఘ సభలు ఈ ఆరు రోజులలో 77 జరిగినవి. దీనిని బట్టి ఆరోజులలో ప్రతినిధులకు చీమవాసి యంతైన తీరుబడి లేదను సంగతి గోచరము కాగలదు.

## “డెన్ వ్రూర్” పట్టణ గ్రంథాలయము

ఈ పట్టణముకంటె అందున్న గ్రంథాలయము ఎక్కువ త్వరితముగ అభివృద్ధిని జూపుచున్నది. పట్టణమునందు జనులు ప్రతిసంవత్సరమును, నూటికి 2 లేక 3 వంతున అభివృద్ధి జెందుచుండ, గ్రంథాలయమునందలి గ్రంథములను చదువువారు ప్రతిసంవత్సరమునందును నూటికి 7 మొదలు 11 వరకు అభివృద్ధి జెందుచున్నారు. 1928 సంవత్సరమునందు 17,77,860 గ్రంథములు ఇండ్లకు తీసికొని పోబడి, చదువబడినవి. అనగా గతవత్సరముకంటె 1,68,486 గ్రంథములను ఎక్కువ చదివిరి. అనగా నూటికి రమారమి 11 మంది ఎక్కువైరి. పుస్తకములను తీసికొనిపోవువారి సంఖ్య 79,498 మంది. అనగా జనసంఖ్య యందు నూటికి 27 మంది పాఠశాలలయందలి చదువరులు ఈ సంఖ్యలో చేరలేదు. మార్చి నెలయందు అన్ని నెలలకంటె ఎక్కువ అనగా 1,76,734 గ్రంథములను తీసికొని పోయిరి. సెప్టెంబరు నెలయందు అన్ని నెలలకంటె తక్కువ అనగా 1,13,292 గ్రంథములను తీసికొని పోయిరి.

---

## మద్రాసు విశ్వవిద్యాలయ గంథాలయము.

విశ్వవిద్యాలయ విద్యార్థులకును పట్టభద్రులకును గాను ఈ గ్రంథాలయము ఏర్పడినది. విశ్వవిద్యాలయమునకు సంబంధించిన కాలేజీ విద్యార్థులెవ్వరైన, తమ కాలేజీ ప్రిన్సిపాలు యొక్కగాని ప్రొఫెసరు యొక్కగాని శిఫారసుమీద, ఇరవై రూపాయిల ధరావతు నిచ్చి, పుస్తకములను తీసికొనిపోవచ్చును. గ్రంథాలయమునకు వచ్చి చదువుకొను విద్యార్థులకు, సిఫారసుతోగాని, ధరావతుతోగాని నిమిత్తములేదు. ఈ గ్రంథాలయము సముద్రతీరమందు శెనేటు భవనమునందున్నది. శుక్రవారము ఈ గ్రంథాలయమునకు శెలవుదినము. మిగత దినములందు ఉదయము 7 గంటలు మొదలు సాయంకాలము 6 గంటలవరకు తెరచియుంచబడును. శెలవుదినములందు తప్పక తెరచియుంచబడును.

ఇందు వివిధ విషయములకు సంబంధించిన 60,000 గ్రంథములు గలవు. ప్రతి వత్సరమును 6,000 గ్రంథములు చేర్చబడుచుండును. 750 పత్రికలు వచ్చుచున్నవి. పరిశోధనకు అగత్యములగు శాస్త్ర విషయమైన పత్రికలు అన్నియు తెప్పింపబడుచున్నవి. కడచిన వత్సరమున 1,000 మంది సభ్యులుగలరు. వారు 1,00,000 గ్రంథములను చదివిరి. 1929 సంవత్సరము జూను నెల యందు ఈ గ్రంథాలయమునకు 4534 మంది వచ్చి చదువుకొనిరి; 6081 గ్రంథములు ఎరువీయబడెను.

---

## శ్రీరామ గ్రంథాలయసభ, సాలూరు.

పై గ్రంథాలయసభ 23-4-29 న జరిగెను. కార్యనిర్వాహక సంఘసభ్యుల ఎన్నికలు జరిగినపిమ్మట తీర్మానములు చేయబడినవి. అందుండి ఈ క్రిందివానిని ప్రకటించుచున్నాము.

1 దేశభాషాభివృద్ధికిని, స్వాతంత్ర్యమునకును పాటుబడుచున్న దేశభాషోద్ధారకులచిరకాలములో మరణించుటచే వారి మరణములకు యీసభవారు సంతాపమును వెలిబుచ్చుచూ, వారి ఆత్మలకు శాంతి నొసంగుగాత మని శ్రీరామచంద్రుని ప్రార్థించుచున్నారు. మరియు ఈ గ్రంథాలయమును స్థాపించిననాటినుండియు అనేకవిధముల పోషించుచున్న శ్రీయుత యామిజాల లక్ష్మీనరసింహంగారు వారి వార్ధకదశయందు కళత్రమును కోల్పోయినందున గొప్పకష్టము సంభవించినందుననూ, యీసంఘమువారు విచారించుచూ వారికి సానుభూతి వెలిబుచ్చుచున్నారు.

2 ఈ గ్రంథాలయమునకు సర్వవిధముల పాటుబడి గతసంవత్సరం రు 50/- ల గ్రంథము లొసంగిన శ్రీయుత చొక్కాపు మూరినాయుడు, కావ్యనిధి తత్వవిశారద బిరుదాంకితులగు చెలికాని లచ్చారావు, ఆంధ్రదేశమున గ్రంథాలయోద్యమమునం దెక్కుడుగ ప్రచారము నొనర్చిన శ్రీయుత ముద్దా సోమప్పశాస్త్రులగార్లు కీర్తిశేషులైనందులకు వారి ఆత్మలకు శాంతినొసంగుటకు యీ సంఘమువారు శ్రీరామచంద్రుని ప్రార్థించుచున్నారు.

3 విశాఖపట్టణమండలియందు గల గ్రంథాలయముల చరిత్ర వ్రాయుటకు శ్రీయుత యామిజాల రామనరసింహంగారు (మేనేజరు) కృషిసల్పుచున్నారు గావున ఆ యా గ్రంథాలయముల చరిత్రను, వీలగుచో వాని ఛాయాపటములను యీ గ్రంథాలయమునకు బంపి మా యుద్యమమునకు తోడ్పడగలందులకు ఆ యా గ్రంథాలయముల యొక్క యజమానులను, భాషాభిమానులను యీ సంఘమువారు కోరుచున్నారు.

4 ఆంధ్రభాషాభివృద్ధికి తగువిధమున ప్రోత్సహించుచున్న పత్రికాధిపతులను గ్రంథమాల సంస్థాపకులను తమతమ పత్రికలను గ్రంథములను యిచ్చి గ్రంథాలయాభివృద్ధికి తోడ్పడవలయుననియు ఆంధ్రదైనిక పత్రికను సగము చందాకు పంపవలెనని యేతత్పత్రి కాధిపతులగు శ్రీయుత దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావుపంతులుగారిని యీసంఘమువారు యేకగ్రీవముగా ప్రార్థించుచున్నారు.

5 ఈ తాలూకామొత్తమున ముఖ్యమగు గ్రంథాలయ మిది యొక్కటియేకావున దీనిని ప్రోత్సహించి నుద్ధరించునిమిత్తము ప్రభుత్వమువారు తాలూకాబోర్డు స్కూళ్ళనిమిత్తము యిచ్చువిరాళములో నుంచి తగుభాగము గ్రంథాలయమున కొసంగగలందులకు పార్వతీపురం తాలూకాబోర్డువారిని విద్యానిధి యేర్పరచి యీ గ్రంథాలయమునకు తగు వార్షికవిరాళము నొసంగుటకు సాలూరు యూనియన్ బోర్డువారిని దరఖాస్తులద్వారా యీసంఘమువారు కోరుచున్నారు.

6 బోర్డుస్కూళ్ల మేష్టర్లు ఎలిమెంటరీస్కూళ్ళ మేనేజర్లు, టీచర్లు, విద్యార్థులు, గ్రంథాలయనిబంధనలకు లోబడి గ్రంథాలయమును వినియోగపర్చుకొనుచు, దీనిపోషణార్థము వారి కామన్ ఫండులోనుండి విరాళములొసంగియు, సభ్యులుగా జేరియు, యీ యుద్యమమును ప్రోత్సహించెదరు గాకయని తీర్మానించుచున్నారు.

---

# గ్రంథములచదువరుల అభివృద్ధి

"మెస్సాచుసెట్సు" అను పట్టణమునందు గల న్యూటను ధర్మ గ్రంథాలయమందు 1927 వత్సరమున 5,58,870 గ్రంథములు ఇండ్లకు తీసికొనిపోవ చదువరుల కియ్యబడినవి. 1928 సం॥ రమున 6,41,211 గ్రంథములు చదువరుల కియ్యబడినవి. అనగా నూటికి 15చొ॥ న అభివృద్ధి జెందినవి. గతమూడు సం॥ రముల అభివృద్ధియొక్క మొత్తముకంటె ఈ యేటి అభివృద్ధి సంఖ్య ఎక్కువగ నున్నది. ఇవి గాక ఈ వత్సరమున 13,000 గ్రంథములు పాఠశాలలద్వారా చదువరుల కియ్యబడినవి. ఈ సంఖ్యయందుగూడ నూటికి 50 వంతున అభివృద్ధి గనుబడుచున్నది.

# డెలావేర్ జిల్లా (అమెరికా)

ఒక స్త్రీయొక్క విరాళమువలన జిల్లా పట్టణమందుగల ధర్మ గ్రంథాలయమువారు జిల్లాయందున్న పల్లెటూళ్ళకు 1927 సంవత్సరము నుండియు గ్రంథములను పంపుచుండెను. గ్రంథాలయమునకు స్థానిక సంస్థలు విరాళము లిచ్చుటకు వీలులేకుండెను. ఇప్పుడు ఒక చట్టము చేయబడి, ఆగ్రంథాలయమునకు స్థానిక సంస్థలు విరాళము లిచ్చుటకు సావకాశము జేయబడెను.

# తాడేపల్లిగూడెం తాలూకాబోర్డువారు

లోకలు బోర్డులను గూర్చిన ప్రబోధము - పల్లెటూరి ప్రజల విధ్యుక్త ధర్మములు - అను పేరుతో ఈ బోర్డువారు ప్రకటించిన 3 చిన్నపొత్తములను వందనములతో నందికొంటిమి. వీనియందు ఆ బోర్డు విస్తీర్ణమునందు గల పల్లెటూళ్లను గురించిన యావత్తు వివరములును విపులముగా విశదీకరింపబడి యున్నవి. ఇవిగాక తాలూకాబోర్డు వారు ప్రతివత్సరమును చేసినట్టియు చేయబోవునట్టియు, పనులను గూర్చి గూడ వ్రాయబడి యున్నది. మరియు ఆయా గ్రామాదుల వారు వారి గ్రామాదులను గూర్చి తెలిపిన సంగతులు గూడ వివరింపబడి యున్నవి. ఈ తాలూకాబోర్డువారు నూతన పథమును ద్రొక్కి తాలూకాయందలి ప్రజలకు వారిహక్కులను గూర్చి బోధించుచున్నందులకు ఈబోర్డు అధ్యక్షులగు శ్రీ కలిదిండి గంగరాజుగారిని అభినందించుచున్నారము.

## "టొరెంటో" పట్టణ గ్రంథాలయము

అమెరికా దేశమందున్న "టొరెంటో" పట్టణ గ్రంథాలయమువారు కడచిన 20 సంవత్సరములలో పన్నెండు శాఖా గ్రంథాలయములను భవనములతో సహా నిర్మించిరి. మరియొక శాఖా గ్రంథాలయమునకు కట్టిన భవనము కొని, దానిని గ్రంథాలయమునకు తగినట్లు మార్చిరి. ఇంకొక రెండు శాఖాగ్రంథాలయములు అద్దె ఇండ్లలో గలవు. వీనికిగూడ ఈసంవత్సరము ఆఖరులోగా స్వంత భవనములను నిర్మించెదరు. 1908 సంవత్సరమునందు ఈ పట్టణగ్రంథాలయమునందు చదువబడిన గ్రంథముల సంఖ్య 1,52,000. అప్పటి నుండి ఇప్పటివరకును 6,00,000 నూతన గ్రంథములు కొనబడినవి. అదేకాలమునందు 2,50,000 గ్రంథములు పాతగిలిపోయి తీసివేయబడినవి. 1928 సంవత్సరాంతమునకు 5,00,000 గ్రంథములు గలవు; 25,44,719 మంది గ్రంథములను జదివిరి.

---

## బ్రన్సువిక్ గ్రంథాలయము

ఈ గ్రంథాలయమునకు 1928 సంవత్సరముయొక్క అంకెలు ఈక్రింద యియ్యబడినది.

| | |
|---|---|
| నూతనముగా చేర్చబడిన గ్రంథములు | 4,039 |
| గ్రంథాలయమందు గల మొత్తం గ్రంథములు | 34,400 |
| గ్రంథాలయములకు వచ్చుపత్రికలు | 234 |
| ఎరువుఇయ్యబడిన గ్రంథములు, పత్రికలు | 1,51,865 |
| ఎరువు ఇయ్యబడిన బొమ్మలు | 5,767 |
| గ్రంథములను తీసికొనిపోవు చదువరులు | 7,617 |

---

17

# విజ్ఞాన చంద్రికా మండలి, బెజవాడ.

## తయారగుచున్న గ్రంథములు:—

౧. ఆంధ్ర సామ్రాజ్యము,
(నడింపల్లి జగన్నాధరావుగారు)

౨. అళియరామరాయలు,
(భావరాజు వేంకట కృష్ణారావుగారు, బి. ఏ., బి. ఎల్.)

౩. ఆంగ్లేయ సామ్రాజ్యస్థాపనము,
(భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు, బి. ఎ.; ఎం. బి; సి. యం.)

౪. లక్ష్మణరాయ వ్యాసావళి,
(ద్వితీయ భాగము.)

౫. రేఖా గణితము,
(ఐ. వి. ఎల్. నరసింహాచార్యగారు. బి. ఏ., ఎల్. టి.)

౬. "గారిబాల్డి" మహాశయుని జీవితచారిత్రము,
(మాడపాటి హనుమంతరావుగారు)

౭. అమరావతీ స్తూపము,
(కానూరి వీరభద్రేశ్వరరావుగారు, బి. ఏ., ఎల్. టి.)

౮. విద్యుచ్ఛక్తి.
(కే. లక్ష్మణరావుగారు, బి. ఇ., ఆనర్సు.)

౯. సహకారోద్యమము.
(వేమవరపు రామదాసుగారు, బి. ఏ, బి. ఎల్.)

౧౦. జర్మనీదేశ చరిత్ర,
(దాసు త్రివిక్రమరావుగారు, బార్-ఎట్-లా.)

౧౧. భాషా శాస్త్రము (Phylogy)
(చి[illegible]ూరి నారాయణరావుగారు, బి.ఏ., ఎల్.టి.

RSVM01 A149

# అల్లాహెూ అక్బర్.

విజ్ఞానచంద్రికామండలివారి పోటీపరీక్షయందు

రు 500 లు బహుమతిగన్న చరిత్రాత్మక నవల

'విమల' 'అస్తమయము' 'ధరణికోట' మొదలగు

సుప్రసిద్ధగ్రంథకర్త

భోగరాజు నారాయణ మూర్తిగారిచే

రచియింపఁబడి

విజ్ఞానచంద్రికామండలియందు 37 వ కుసుమముగ వెలువడినది.
దేశాభిమాన సంభరితము; వీరరసపరిపూర్ణము; హిందూ
మహమ్మదీయ సమైత్రి సంధాయకము; అత్యద్భుత
కథాసందర్భ విరాజితము.

వెల చందాదారులకు రు. 1-8-0 ఇతరులకు రు. 1-14-0.

---

38 వ కుసుమము

# వైదిక నిలయము

## (ఆర్యుల ఉత్తర ధ్రువ నివాసము)

లోకమాన్య బాల గంగాధర తిలక్ మహాశయుని గ్రంథము నకు, శ్రీయుత మానికొండ సత్యనారాయణ శాస్త్రి బి. ఏ. గారి ఆంధ్రీకరణము. విశేషశ్రమచే తయారు అయిన త్రివర్ణచిత్రములు, పటములు ఇందుగలవు. క్యాలికో బైండు.

వెల చందాదారులకు రు 2-0-0 ఇతరులకు రు 2-8-0.

విజ్ఞాన చంద్రికామండలి, బెజవాడ.

మనసు ఫౌండేషన్

పుస్తకాల పరిశీలనాపట్టిక

| | |
|---|---|
| పుస్తకం సంఖ్య | RSVM01 A 142 |
| పుస్తకం పేరు | [illegible] |
| తారీఖు | 7/6/24 |
| ముందు అట్ట | 4/4 |
| వెనుక అట్ట | 4/4 |
| మొత్తం పేజీలు | 21 |
| పెద్ద సైజు పేజీలు | NO |
| ఖాళీ పేజీలు | NO |
| లేని పేజీలు | NO |
| తయారు చేసినది | Sandhya |
| పేజీలు విడదీసినది | Sandhya |
| స్కాన్ చేసినది | Sandhya |
| పరీక్ష చేసినది | pragathi |
| పేజీలు సరిచూసినది | |
| బైండింగు చేసినది | |
| ప్యాకింగు చేసినది | |
| స్కాన్ చెయ్యనివి | |
| తప్పులు | NO |
| పరిస్థితి | good |